ప్రజాశక్తి

సోమవారం 29 సెప్టెంబర్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రౌడీషీటర్ల కదలికలపై నిఘా

ప్రజాశక్తి-నెల్లూరు

ఎస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్లలో పోలీసు అధికారులు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను, నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా పెంచారు. మహిళలు, బాలికలపై వేధింపులు, అత్యాచారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. జిల్లాలో నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వీటిని అరికట్టేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రౌడీ షీటర్ల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

జెండా ఆవిష్కరణ చేస్తున్న కె సామ్రాజ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

కార్పొరేషన్, మున్సిపాలిటీలల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మూడో మహాసభలో డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా 3వ మహాసభలు నిర్వహించారు. ముందుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె సామ్రాజ్యం జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలకు జి కామాక్షమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కోశాధికారి ఎస్ జ్యోతిబసు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన హామీని అమలు చేయాలన్నారు. కార్మికులను కూటమి ప్రభుత్వం పర్మినెంట్ చేయకపోగా 60 సంవత్సరాలు నిండాయి అనే కారణంతో ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా అర్ధాంతరంగా పంపించడం దుర్మార్గమన్నారు. 12 పి ఆర్ సి కమిటీని వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీని వేయాలన్నారు. 17 రోజుల అసెంబ్లీ కాలం జీతాలు, సమ్మె కాలం జీతాలు చెల్లించాలని ,గత సర్కులర్ను ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

35 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది అధ్యక్ష, కార్యదర్శులుగా టి వజ్రమ్మ ఆర్ ఎం సునీల్ అను 19 మంది ఆఫీస్ బేరర్స్ తో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. . ఆఫీస్ బేరర్స్ గా జి. కామాక్షమ్మ, అశోక్, దేవ మూర్తి, భారతి, సుజాతమ్మ, కొండమ్మ, క్రాంతి కుమార్, లోకేష్, శ్రీనివాసులు, రవి, చిట్టెమ్మ, భాగ్యమ్మ చెన్నయ్యలను ఎన్నుకున్నారు. ఈ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కే. పెంచల నరసయ్య, కొండా ప్రసాద్, సుధాకర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు టి వజ్రమ్మ ,ఆర్ఎం సునీల్

కార్యకర్తలకు భరోసా 'డిజిటల్ బుక్' : వైసిపి

నెల్లూరులో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడును ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : అన్యాయానికి గురైన వైసిపి కార్యకర్తలకు అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్ పనిచేస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డితో కలిసి డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, మేరుగ మురళి, కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అన్యాయానికి గురి అయిన కార్యకర్తలకు అండగా ఉండాలనే సంకల్పంతో డిజిటల్ బుక్ తీసుకొచ్చారని వైసిపి నాయకులు అభిప్రాయపడ్డారు.కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు కందుకూరు వైసిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన డిజిటల్ బుక్ ఆవిష్కరణలో నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్యకర్తలందరికి చేరువచేసే దానిలో భాగంగా డిజిటల్ బుక్ ఆవిష్కరణ జరిగిందన్నారు. ఈ డిజిటల్ బుక్ రెండు విధాలుగా పని చేస్తుందని తెలిపారు. డిజిటల్ బుక్ పోర్టల్ లో ఫిర్యాదు చేయవచ్చు ఫోటోలను,ఆధారాలను అప్లోడ్ చేయవచ్చన్నారు. రెండో విధానముగా ఐ వి ఆర్ ఎస్ ఫోన్ నెంబర్ 040-49171718 ద్వారా కూడా కార్యకర్తలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి, జిల్లా సెక్రెటరీ చీమల రాజా, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాశం కొండయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగళ్ల నారయ్య, క్రిస్టియన్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉప్పులూరి రవీంద్ర, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గేరా మనోహర్ ఉన్నారు.

కందుకూరులో..

వినియోగదారులకు 'జిఎస్‌టి 2.0' ఫలాలు

20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న లంకా దినకర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలకు మేలు చేయాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వాలు తీసుకొచ్చిన జిఎస్టీ 2.0 ఫలాలు చివరి వినియోగదారుని వరకు అందించాలని రాష్ట్ర బాధ్యత అందరిపై ఉందని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. ఆదివారం నగరంలోని బ్రుందావన్ రోడ్డులో గల లలిత కన్వెన్షన్ సెంటర్‌లో నెల్లూరు చార్టెడ్ అకౌంట్స్, ట్యాక్స్ బార్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో జిఎస్టీ 2.0 సూపర్ జిఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ విలేకర్లతో మాట్లాడారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలుచేస్తున్న జిఎస్టీ సంస్కరణలు వారికి సంపూర్ణంగా అందించాలని సామాజిక, నైతిక బాధ్యతగా ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సూపర్ జి ఎస్ టి.. సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వ్యాపారులు, చార్టెడ్ అకౌంటెంట్లతో జిఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, జిఎస్‌టి జాయింట్ కమిషనర్ వై కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ఎం సత్యప్రకాష్, నెల్లూరు చార్టెడ్ అకౌంట్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్ యస్ హిమహాసిని, ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వివివి సుబ్బారావు, కందుకూరు సత్యనారాయణ ఉన్నారు.

నేడు వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

నేడు ఉదయం 10:30 కు ఓలేటివారిపాలెం మండలంలోని చెర్లోపాలెంలో ఎంపియుపి ప్రాథమిక పాఠశాలలో వ్యవసాయ కార్మిక సంఘం వలేటివారిపాలెం, ఉలవపాడు మండల సమన్వయ కమిటీ 4వ మహాసభ జరగనుందని ఆ సంఘం నాయకులు డి జాన్ తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. మహాసభలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు : అక్టోబర్ 7వ తేదీన ఏకీకత సర్వీసు నిబంధనల సాధన కోసం, అపరిష్కత సమస్యల పరిష్కారం కోసం తలపెట్టి న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో పిలుపు నిచ్చింది. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఛలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలంటూ ఫ్యాప్టో సన్నాహక సమావేశం చైర్మన్ కంచర్ల మధుసూదన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా రాష్ట్ర ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్ .చిరంజీవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టెటి.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. 7న చలో విజయవాడ కార్యక్రమాన్ని వేల సంఖ్యలో జిల్లా నుండి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుచిట్టెటి. రమేష్ మాట్లాడుతూ నాలుగు ఐదు తేదీల్లో డివిజన్, జిల్లా స్థాయిలలో సన్నాహక సమావేశాలు నిర్వహించి ఏడో తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంకా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కంచర్ల మధుసూదన్ రావు మాట్లాడారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జావీద్, కో చైర్మన్ లు మురళీకష్ణ, మాస ప్రసాద్, భాస్కర్ రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ దశరథ రాములు, వి.వి శేషులు, నరసింహ, సురేందర్ రెడ్డి,కార్యదర్శి శ్రీనివాసులు,కార్యవర్గ సభ్యులు, నావకోటేశ్వర రావు,జిలాని బాషా, వెంకటేశ్వర్లు,చలపతి శర్మ, మురళీధర్, కృష్ణారెడ్డి, జుల్ఫికర్ ఆలీ,ఖరీంఖాన్ ఉన్నారు.

రైస్ మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మూడో మహాసభలు నవాబుపేట, పుల్లమ్మ సత్రం వద్ద ఉన్న వీరరాఘవయ్య నాయి బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైస్ మిల్లు వర్కర్స్ రాష్ట్ర కన్వీనర్ వి. వాసు దేవరాజు మాట్లాడుతూ కనీస సౌకర్యాలు కల్పించాలని, పని ప్రదేశాలలో రక్షణ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు సిఐటియు ఉపాధ్యక్షులు యండి. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తీసుకోవాలని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న వి వాసు దేవరాజు

నూతన కమిటీ ఎన్నిక : అనంతరం 13 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కే రఫీ, ఎ. శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం. సుధాకర్, నాయకులు రాంబాబు, నాగరాజుపాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె రఫీ, ఎ శివకుమార్

హామీలను అమలు చేయాల్సిందే..!

ఎపి రజక వృత్తిదారుల సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో పేర్కొన్న హామీలు అమలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించ తలపెట్టినట్లు ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి గురు శేఖర అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ రజకులకు సామాజిక రక్షణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక సేవ వత్తి నిర్వహిస్తున్న రజకులలో 50 ఏళ్ల వయసు నిండిన ప్రతి ఒక్క వృత్తిదారుడికి వృద్యాప్య పెన్షన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇస్త్రీ చేస్తున్న వత్తిదారులకు 200 యూనిట్లు సబ్సిడీపై ఉచిత విద్యుత్. మంజూరు చేయాలని ,ఆదరణ పథకం ద్వారా అధునాతనమైన పనిముట్లు అందించా లని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల ప్రణాళిక హామీలను వెంటనే అమలు జరపాలన్నారు. చిట్యాల ఐలమ్మ సత్తెనపల్లి రామకష్ణ స్ఫూర్తితో రానున్న రోజుల్లో రజక వత్తిదారులను చైతన్యపరిచే అన్ని వత్తుల్లో ఉన్న వత్తిదారులను ఐక్యం చేసి పై సమస్యలు సాధించే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. చివరగా నవంబరు ఒకటి రెండు తేదీల్లో జరుగు రాష్ట్రస్థాయి క్లాసులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరావు, రేకుల గుంట అంకయ్య, లింగాల నిర్మలమ్మ, బొజ్జ సుబ్బారావు ,మడక రాజు, చిక్కవరపు వెంకట రెడ్డయ్య, రాయల మాలకొండయ్య ,మంగమూరి శ్రీనివాసులు ,నేరెళ్ల శ్రీనివాసరావు, ఆవులు మంద రవణమ్మ ,లక్ష్మి, పాగోలు శ్రీనివాసరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు ,దేవరకొండ వెంకటేశ్వరరావు, చిలకపాటి కొండయ్య 13 జిల్లాల నుండి 28 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఇతర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం భాస్కరయ్య, తదితరులు

వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబా టు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య డిమాండ్ చేశారు. మండలంలోని వెంకన్నపాలెం జక్కా వెంకయ్య భవనంలో ఆదివారం రైతు సంఘం మూడో మహాసభ జరిగింది. చింతా శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహా సభలో మూలి వెంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ రైతు దేశా నికి వెన్నుముక వంటి రైతు పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక పోవడం అత్యంత విచారకరమన్నారురాష్ట్ర వ్యాప్తంగా రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలి పారు. యూరియా అందుబాటులో లేక ఎన్నో కష్టాలు ఎదుర్కొని అన్నదాతలు పండించిన పంటకు గిట్టుబా టు ధర కల్పించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని వెంగయ్య విమర్శించారు. తొలుత రైతు సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య

నూతన కమిటీ ఎన్నిక : 13 మందితో నూ తన కమిటీ ఏర్పడింది. అధ్యక్ష కార్యదర్శులుగా మోచర్ల రాధయ్య, చింత రామసుబ్బయ్యలను మహాసభ ఎన్ను కున్నది. రైతు సంఘం సహాయ కార్య దర్శి రమేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూర్ లక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయి న రాజా, మహిళా సంఘం కార్యదర్శి కందిపాటి రమణ మ్మ, అజ్మ, ప్రభావతమ్మ, ఏసుదాసు, జెడ్డా లెనిన్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ 'ఇంటూరి' దంపతులకు స్వాగతం

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు దసరా పండుగ సందర్భంగా జరిగే దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కందుకూరులోని పెద్ద బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎంఎల్‌ఎ దంపతులకు ఆలయ అర్చకులు రాజా స్వామి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజ అనంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం దంపతులు, ఎమ్మెల్యే దంపతులను సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదేవతవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వాసవి మాత ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటాలు : డివైఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : భగత్ సింగ్ 118 జయంతి సందర్భంగా నగరంలో వాడవాడలా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సేవా కార్యక్రమాలు డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యువత కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. డివైఎఫ్‌ఐ నగర, జిల్లా కార్యదర్శులు నరసింహ, రమణ మాట్లాడుతూ భగత్ సింగ్ జయంతి రోజున డివైఎఫ్‌ఐ 15 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా రోడ్లపై నివసించే నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. భగత్ సింగ్ జయంతి రోజు ఇలాంటి కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉండదని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కోరారుకేంద్రంలో ఉన్న బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యువతను మతోన్మాదం వైపు నడుపుతుందని, దానికి వ్యతిరేకంగా డివైఎఫ్‌ఐ మత సామరస్యం కోసం పోరాటం చేస్తుందన్నారు.జిల్లాలో గంజాయి వాడకం ఎక్కువగా ఉన్నదని, గంజాయి వాడకానికి వ్యతిరేకంగా డివైఎఫ్‌ఐ సభ్యులు యువతకు అవగాహన సదస్సులు కౌన్సిలింగ్ సెంటర్ల ఏర్పాటు చేసి యువత మంచి మార్గం వైపు నడిచే విధంగా కషి చేయాలని సభ్యులకు పిలుపునిచ్చారు. పరిశ్రమల పేరుతో జిల్లాలో అనేక చోట్ల రైతుల దగ్గర నుంచి భూములు బలవంతంగా తీసుకుని పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా యువతను మోసం చేస్తున్నారని పరిశ్రమల పేరుతో తీసుకున్న భూములు వెంటనే పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనా్రు. నగర అధ్యక్షులు తిరుపతి జగదీష్ ఉపాధ్యక్షులు సురేంద్ర శేఖర్ కష్ణ కళ్యాణ్ రిజ్వాన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డివైఎఫ్‌ఐ నాయకులు

'మెడికవర్'లో హార్ట్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని మెడికవర్ వైద్యశాలలో వరల్డ్ హార్ట్ డే ని పరష్కరించుకొని అక్టోబరు 31వ తేదీ వరకు రూ.999లకే హార్ట్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ వైద్యశాల గుండె వైద్య నిపుణుల బందం పిలుపు నిచ్చింది. ఆదివారం నగరంలోని చిల్డ్రన్స్ పార్క్‌లో వాకర్స్‌కు, సీనియర్ సిటిజన్స్‌కు, యువతకు గుండెకు సంబంధించిన వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికవర్ వైద్యశాల కార్డియాక్ విభాగం వైద్యబృందం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ జయరామయ్య, డాక్టర్ "మనోహర్ రెడ్డి, డాక్టర్ బాలకష్ణ రెడ్డి, డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో గుండె జబ్బుతో బాధపడే వారి సంఖ్య గణణీయంగా పెరిగిపోతుందన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, చెడు అలవాట్లుకు దూరంగా ఉండటం, సమతుల్యమైన ఆహారం తీసుకోవడం మంచిదని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఒక ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీని అందిస్తోందన్నారు. కేవలం రూ. 999/- చెల్లించి ఈ ప్యాకేజీని పొందవచ్చన్నారు. ఈ ప్యాకేజీలో ర్యాండమ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్, టోటల్ కొలెస్ట్రాల్,హెచ్.డి.ఎల్ కొలెస్ట్రాల్, ఎల్.డి.ఎల్ కొలెస్ట్రాల్, వి.ఎల్. డి.ఎల్ కొలెస్ట్రాల్ టోటల్ సి.హెచ్.ఒ.ఎల్/హెచ్.డి.ఎల్ నిష్పత్తి, ట్రైగ్లిసరైడ్స్,ఈ.సి.జి,2డి ఎకో,టీ ఎం టి,సీరం క్రియాటినిన్ వంటి ముఖ్యమైన పరీక్షలు కన్సల్టేషన్లు అందుబాటులో ఉంటాయ న్నారు.వివరాలకు 0406833 4455 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.



గుర్రం జాషువాకు ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : విశ్వ నరుడు గుర్రం జాషువా 130వ జయంతి సభ వైసిపి కార్యాలయంలో ఆదివారం జరిగింది. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు జాషువా సాహిత్య సేవలను కొనియాడారు.తొలుత జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి, జిల్లా సెక్రెటరీ చీమల రాజా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగళ్ల నారయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య ఉన్నారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : జనహిత వాత్సల్య చిన్నారుల వద్దుల ఆశ్రమంలో విడవలూరు రమాదేవి కుమారుడు శ్రావణ్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, మనవడు బెన్నెట్ శ్యామ్‌ల పుట్టిన రోజును పురస్కరించుకొని రూ.15 వేల విలువ కలిగిన కేక్, స్నాక్స్ అందజేశారు. జనహిత వాత్సల్య ఆశ్రమం నందు ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి. సాంబశివరావు అరవ పరిమళ ఆధ్వర్యంలో ఆశ్రమంలో పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిరాడంబరంగా నిర్వహించి పిల్లలకు కేక్ తో పాటు ఆరోగ్యకరమైన తినుబండారాలు స్నాక్స్ పంపిణీ చేశారు. ఎపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడారు. ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి. సాంబశివరావు,అధ్యాపకులు, సిబ్బంది సేవలను అభినందించారు.

హోటల్ పరిశ్రమ అభివృద్ధికి కృషి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం జిల్లా హోటల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన మర్రిపూడి శ్రీనివాసరావుకు, కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. హోటల్ పరిశ్రమ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఇంటూరి హామీ ఇచ్చారు.ఆదివారం కందుకూరు పట్టణంలోని ఆదిత్య గ్రాండ్ హోటల్లో జరిగిన ప్రకాశం జిల్లా హోటల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎంయల్‌ఎ ఇంటూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఎంఎల్‌ఎ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పర్యాటక, ఆతిథ్య రంగాలను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పర్యాటక రంగాన్ని పరిశ్రమగా గుర్తించడమే దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.తొలుత ప్రకాశం జిల్లా హెూటల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.అనంతరం హోటల్ యజమానులు తమ సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన తాను స్వయంగా అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సంబంధిత మంత్రులను కలిసి వినతిపత్రం అందజేస్తానని, సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి హెూటల్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఎంతో కాలం హెూటల్స్‌ని నడిపి వయస్సు సహకరించక మానుకున్న శ్రీలక్ష్మి హెూటల్ అదినేత నారాయణ,శ్రీదేవి హెూటల్ యజమాని శిగా ఓబయ్యలను ఘనంగా సత్కరించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న మర్రిపూడి శ్రీనివాసరావు , వేదికపై ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

పనిగంటల పెంపు సరికాదు : సిఐటియు

ప్రజాశక్తి- రాపూరు : కూటమి ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీ సమావేశాలల్లో ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని తొలగించి, 13 గంటల పనివిధానం అమలు చేయాలంటూ జిఒను విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం దారుణమని రాపూరు సిఐటియు మండల కమిటీ పేర్కొంది. ఆదివారం రాపూరు సిఐటియు మండల మహాసభ అక్కడ షాదీ మంజిల్‌లో నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, పి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక రంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. సిఐటియు రాపూర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో అంగన్వాడి ,ఆశ ,మిడ్ డే మీల్స్, ఎస్‌డబ్ల్యూఎఫ్,వీఆర్‌ఏ ,ఆటో ,కార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపి శ్రీనివాసులు

నూతన కమిటీ ఎనిక్న: నూతన కమిటీ 16 మందితో ఎన్నుకోవడం జరిగింది ,కన్వీనర్ కో- కన్వీనర్ గా కె ,శ్రీనివాసులు, కె,ప్రమీలమ్మ ట్రెజరీ గా టి సుజాత, ఎన్నుకున్నారు.

కరటంపాటి నరసయ్య అంతిమయాత్ర

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో విశ్రాంత ఉపాధ్యాయుడు, అభ్యుదయవాది, అందరితో కలిసి మెలిసి ఉండే అజాత శత్రువు, సాహిత్య పిపాస సామాజిక కార్యకర్త స్నేహశీలి. కరటంపాటి నరసయ్య(65) శనివారం కన్నుమూశారు. కాగా ఆయన అంత్యక్రియలు ఆదివారం కావలి రామూర్తి పేటలోని వారి స్వగృహం నుండి జరిగినది. పలువురు నరసయ్యకి జోహార్లు అర్పిస్తూ వారి కృషిని కొనియాడారు. సిపిఎం నాయకులు టి. మాల్యాద్రి, ఎం. పుల్లయ్య,పి. పెంచలయ్య, అన్వర్, అమీర్ బాషా మరియు ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు పి. రమేష్, కె. కొండయ్య,మందవెరకటేశ్వర్లు,గోచిపోతలవెంకటేశ్వర్లు, జి. చంద్రశేఖర్, అభ్యుదయ వాదులు భాస్కర్ (పిడిఎస్యు) లోక్సత్తా మాలకొండారెడ్డి రాష్ట్ర ఎం.ఇ.ఎఫ్. అధ్యక్షులు బిక్షాలు మాదిగ, అత్యంత ప్రియ మిత్రులు, పి.విజయ్ (ఆర్టిస్ట్), దేవరపల్లి సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆయన మృతి సమాజానికి, బడుగు బలహీన వర్గాల ఉద్యమానికి తీరని లోటన్నారు.

ఈఆర్‌సీ నిర్ణయం ప్రభుత్వానికి చెంపపెట్టు

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తన అనుమతి లేకుండా విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపినందుకు ప్రభుత్వానికి ఎపిఈఆర్‌సీ తలంటితే సిగ్గుపడాల్సింది పోయి.. ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నట్లుగా మీడియా ద్వారా చంద్రబాబు ప్రచారం చేసుకోవడం దివాలాకోరుతనంకు నిదర్శనమని వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూడౌన్ వల్ల వినియోగదారులకు వెనక్కివ్వాల్సిన రూ.923.55 కోట్లను తాను ఎంతో ఉదారంగా తగ్గిస్తున్నట్లు చెప్పుకోవడానికి సిగ్గులేదా అని ప్రశ్నించారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిందే కాకుండా, సిఎం అయిన ఏడాదిలోనే ప్రజలపై చంద్రబాబు రూ.19వేల కోట్ల విద్యుత్ భారం మోపాడని ధ్వజమెత్తారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తంలో రూ.923.55 కోట్లను ప్రజలకు వెనక్కి ఇవ్వాలని ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఈఆర్‌సీ) డిస్కంలను ఆదేశించిందని, తమ అనుమతి లేకుండా విద్యుత్ ఛార్జీల రూపంలో ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేయడంతో ఏపీ ఈఆర్‌సీ మొట్టికాయలు వేసిందన్నారు. దాంతో ప్రభుత్వం వెనక్కి ఇచ్చితీరాల్సిన పరిస్థితి ఎదురైంది కానీ అక్రమంగా దోచుకున్న డబ్బును వెనక్కు ఇవ్వడం కూడా ప్రజలకు మేలు చేస్తున్నట్లు మీడియాలో కలరింగ్ ఇచ్చుకోవడం సిగ్గుపడాల్సిన అంశమన్నారు.

భగత్ సింగ్‌కు నివాళులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : సాలు చింతల ప్రాంతంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, నేటి యువతకు మార్గదర్శి, స్ఫూర్తిదాయకుడు సర్దార్ భగత్ సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాలంటీర్ అసోసియేషన్స్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హుమైన్ భాషా, షేక్ నాగూర్, బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రమాదవశాత్తు మంచాన పడిన టిడిపి కార్యకర్త ఈపూరు సునీల్‌కు జిల్లా జనసేన యువత విభాగా అధ్యక్షులు శ్రీపతి రాము, ఇందుకూరుపేట మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మచ్చ ప్రసాద్ యాదవ్ నిత్యావసర సరుకులతో పాటు రూ.5వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఆదివారం మండలంలోని రావూరు గ్రామానికి చెందిన ఈపూరు సునీల్‌ను జనసేన నాయకులు శ్రీపతి రాముతో కలిసి ప్రసాద్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు భరోసానందించారు. ఈ సందర్భంగా సునీల్ కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు మూడు నెలల నుంచి సునీల్ మంచానికి పరిమితం అయ్యారని వారి కుటుంబ పోషణ కష్టతరమైందన్నారు. దాతలు ముందుకొచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మంగరి కళ్యాణ్, అల్లిపురం మహేష్, మంగరి రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచీర చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : అక్టోబర్ 10వ తేదీన విడుదల కానున్న ఎర్రచీర చిత్రం పోస్టర్‌ను, ఆదివారం స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్‌లో దర్శకులు సుమన్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సుమన్ బాబు మాట్లాడుతూ తాము నిర్మించిన చిత్రం ప్రతిఒక్కరూ చూడాలని కోరారు. బేబీ డమరు సమర్పణలో శ్రీ పద్మావతి ఎంటర్‌టైన్‌మెంట్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారని తెలిపారు. ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించినట్లు తెలిపారు. ప్రజలు తాము నిర్మించిన ఈ చిత్రాన్ని ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎర్రచీర మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించడం విశేషమని తెలిపారు. సమావేశంలో జనార్దన్, వెంకట్, మీరా, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి 2003–2004 సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం వసతిని కల్పించేలా పూర్వ ఉపాధ్యాయులు పూర్తి చేసి ప్రధానోపాధ్యాయులు జె.మాధవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా జరుగు సభకు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు ఇ.వి.పాపారావు సైన్స్ ల్యాబ్ వసతి కల్పించగా, బండి ప్రసాద్ మైక్ సెట్‌ను, కాకు రమాదేవి పాఠశాలకు రెండు బీరువాలు బహూకరించారు. విద్యార్థులకు భోజన వసతి కల్పించి దాతలు అందజేశారు. పాఠశాలకు వసతి కల్పనలో భాగస్వాములు అయిన పూర్వ ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరికి ధన్యవాదములు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-ముత్తుకూరు : ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్ 1994–95 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. 30 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే వేదిక పైకి వచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా స్కూల్ అభివృద్ధికి పాటు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ధరణి, పూర్వవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకురాలు మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం అరవపాలెం చెందిన వైసిపి సీనియర్ నాయకులు కావలి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏ కళ్యాణ్ కుమార్ తల్లి ఏ ఎ గుణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి స్థానిక వైసిపి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరయ్య, మేకల శ్రీనివాసులు, ఎ కె సుందర్ రాజు, గోపిశెట్టి వెంకయ్య, సూరసాని శ్రీనివాసులు, సాగర్, మిట్టు పిచ్చయ్య, పల్లి అంకులయ్య, మేకల సల్మాన్ రాజు, నాయబ్ రసూల్, దాసరి సురేష్, గంగపట్ల పాపయ్య, గుత్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కావలి మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కళ్యాణ్ కుమార్‌ను ఫోన్‌లో పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఘనంగా విజయదశమి ఉత్సవాలు

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులో విజయదశమి ఉత్సవాల సందర్భంగా 22వ తేదీ నుండి ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా ఘనంగా జరుగుతున్నాయి. వింజమూరులోని శివాలయంలోని శ్రీ అన్నపూర్ణ దేవి సన్నిధిలో శ్రీ దేవి పరమేశ్వర ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నుండి విజయదశమి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు దసరా వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం భాగంగానే స్వామి వారి సన్నిధిలో ఉభయ దాతలు బ్యాండ్ మేళాతో మంగళ వాయిద్యాలు భజనా చెంచాల కార్యక్రమాలు ఉత్సవాలు ఉభయదాతలు అత్యంత వైభవంగా తీసుకొచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించి అనంతరం స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవ సందర్భంగా పింజమూరులోని పురవీధులలో రంగురంగు లైటింగులు కట్టుబట్టలతో భార్య సెట్టింగ్‌లతో వద్ద నెలకొల్పారు.

సంతృప్తికరమైన విద్యుత్ సేవలందిస్తా..

విద్యుత్ శాఖ ఎస్‌ఇ కొండూరు రాఘవేంద్ర

ప్రజాశక్తి-నెల్లూరు

వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించడం మొదటి ప్రాధాన్యత ఇస్తానని శ్రీ సత్యసాయి జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా బదిలీపై విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన కొండూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుడి నుంచి విద్యుత్ బిల్లులు వసూలు చేసే సమయంలో రకరకాల ఛార్జీల పేర్లుతో నగదు వసూలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతుంది. ఆ భారం నుంచి విద్యుత్ వినియోగదారులకు విముక్తి కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం 'పిఎం సూర్య ఘర్ ముస్ట్ బిజిలీ యోజన' అనే కొత్త పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం అయింది. జిల్లా ప్రజలు ఆ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. ఎంత ఖర్చు అవుతుంది.. ప్రభుత్వం ఎంత మేరకు సబ్సిడీ అందజేస్తుందో ఆయన మాటల్లోనే..

ప్రశ్న. విద్యుత్ శాఖలో ఉద్యోగిగా ఏ సంవత్సరం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో ఏయే జిల్లాలో ఏయే హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేస్తారు..?

జవాబు. విద్యుత్తు శాఖ ఎస్‌ఇగా బాధ్యతలు స్వీకరించిన తాను జిల్లాకు చెందిన వాడినే. తాను గతంలో జిల్లాలోని కోవూరు, కావలి, ఆత్మకూరు ప్రాంతాలల్లో పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం తాను శ్రీ సత్యసాయి జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ప్రమోషన్ పై జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా జిల్లాకు బదిలీపై వచ్చాను. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్‌ఈగా పనిచేస్తున్న వి.విజయన్ తిరుపతిలోని సోలార్ కార్పొరేట్ కార్యాలయం జనరల్ మేనేజర్ పోస్టుకు బదిలీపై వెళ్లారు. 1991లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విద్యుత్ శాఖ లో ప్రవేశం, 2000లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా, 2013లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసారు. అసిస్టెంట్ ఇంజనీరుగా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఆపరేషన్ విభాగాలలో కోవూరు, కావలి, ఆత్మకూరులలో పనిచేయడంలో ప్రజలకు సుపరిచితుడనే. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎస్పీడీసీఎల్ మేనేజ్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాను. జిల్లాలోని అందర్నీ కలుపుకొని జిల్లాకు మంచి పేరుకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తాను. ముఖ్యంగా వినియోగదారులకు నిరంతరాయ మెరుగైన విద్యుత్ అందించడం మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటా. వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ సేవలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం కు మంచి పేరు తీసుకొస్తా.

ప్రశ్న. పిఎం సూర్య ఘర్ ముస్ట్ బిజిలీ యోజన పథకంలో లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. దరఖాస్తుతోపాటు ఏయే పత్రాలు జత చేయాల్సి ఉంటుంది..?

జవాబు. ఆసక్తి కలిగిన ప్రజలు తమ దరఖాస్తును ప్లేస్టోర్ లో అందుబాటులో ఉన్న PM-SURYAGHAR, QRTPM SURYAGHAR అను రెండు రకాల యాప్స్ ఏదో ఒక డౌన్లోడ్ చేసుకోని దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు ఆరు నెలల విద్యుత్తు బిల్లులను జత చేయాలి. ఈ పథకం వ్యక్తిగత నివాస, సమూహ గృహ కామన్ సర్వీసులకు వర్తిస్తుంది. దరఖాస్తు సమర్పించి డిస్కం క్లియరెన్స్ పొందిన తర్వాత వినియోగదారులు నమోదు చేసుకున్న విక్రేతల నుండి సోలార్ ప్లాంట్ను ఇన్స్టాల్ చేసుకోవాలి. పని పూర్తయిన తర్వాత వినియోగదారుడు నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్ అమర్చిన తర్వాత వినియోగదారుడు పోర్టల్లో బ్యాంకు ఖాతా వివరాలను అప్లోడ్ చేసుకోవాలి. సబ్సిడీ 30 రోజుల్లోగా చెల్లించబడుతుంది. ఒక కిలో వాట్ సోలార్ రూఫప్ను ఇన్స్టాల్ చేయడానికి అవసరమైన సుమారుగా పైకప్పు మీద 10 చదరపు మీటర్లు స్థలం ఉండాలి. ఒక కిలోవాటు రూఫ్టప్ కెపాసిటీ కోసం సుమారు మూడు నుండి నాలుగు ప్యానెల్లు ఒక మీటర్ వెడల్పు 1.6 మీటర్స్ ఎత్తు కొలతలతో అమర్చబడ తాయి. వినియోగదారులు పైకప్పు పటిష్టతను ధృవీకరించాలి.

ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పిఎం సూర్య ఘర్ ముస్ట్ బిజిలీ యోజన' పథకం జిల్లాలో అమలు చేస్తున్నారా. ప్రభుత్వం సబ్సిడీ ఎంత మొత్తం అందజేస్తుంది. సౌర విద్యుత్ ఎన్ని యూనిట్లు ఉచితంగా వినియోగించుకోవచ్చు..?

ఇంటర్వ్యూ

జవాబు. కేంద్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు యోజన పేరుతో రూ.75.021 కోట్ల నిధులతో సరికొత్త పథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ పథకంలో ఇళ్లపై సౌరశక్తి ఫలకాలు అమర్చుకొనేందుకు ఉత్సాహం ఉన్న వారికి, విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని బట్టి ఇంటికి రూ.30వేల నుంచి రూ.78వేల వరకు సబ్సిడీ ఇస్తుంది. అదే సమయంలో సౌరశక్తి ఫలకాల నుంచి ఉత్పాదన అయిన విద్యుత్తులో నెలకు 300 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించుకోవచ్చు. మిగిలిన విద్యుత్ ప్రభుత్వం తీసుకుంటుంది. కోటి ఇళ్లకు ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన ఈ పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా గహాలకు విద్యుత్ వినియోగం సరాసరి నెలకు 150 యూనిట్లు ఉన్నవారు ఒక కిలో వాట్ నుంచి రెండు కిలో వాట్ వరకు సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే వారికి రూ.30వేల నుంచి రూ.60వేల వరకు సబ్సిడీగా అందజేస్తారు. 150నుంచి 300 యూనిట్లు విద్యుత్ వినియోగం గలవారు రెండు నుండి మూడు కిలోమీటర్ల సోలార్ రూఫ్టప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకుంటే రూ.60వేల నుండి రూ.78వేల వరకు సబ్సిడీ పొందవచ్చు.

ప్రశ్న. ఈ పథకం వినియోగించుకోవడం ద్వారా వినియోగదారులకు ఉపయోగం ఉంటుంది..?

జవాబు. ఒక కిలోవాట్ సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్ నెలకు దాదాపు 125 యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది కాబట్టి వినియోగదారుడు డిస్కామ్ నుండి కనీస వమ్ము విద్యుత్ బిల్లును పొందుతారు. సోలార్ రూఫ్ప ప్యానెల్ సూర్యుని వేడిని పీల్చుకోవడం వల్ల ఇల్లు చల్లగా ఉంటాయి. రూఫ్ టాప్ ప్యానెల్ చుట్టూ చల్లటి గాలి ఉంటుంది. వినియోగదారుడు ఐదు సంవత్సరాలు నుండి ఆరు సంవత్సరాల లోపల మూలధన వ్యయాన్ని తిరిగి పొందుతారు.

నరసయ్యకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నేత నరసయ్యకు నివాళులు

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగరం గ్రామంలో సిపిఎం నిర్మించిన వారిలో ముఖ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు కరంపాటి నరసయ్య మృతికి సిపిఎం మండల కమిటీ ఘన నివాళులర్పించింది. ఆయన చివరి కోరిక మేరకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన భౌతికకాయం మీద ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళ పుల్లయ్య మాట్లాడుతూ 1980లో అనంతసాగరంలో సిపిఎం శాఖను నిర్మించడంలో కరంపాటి నరసయ్య ముఖ్యులన్నారు. ఆయన అనేక అభ్యుదయ వామపక్ష భావాలను మండలంలో వ్యాప్తి చేయడంలో విశేషమైన కృషి చేశారన్నారు. ఆనాటి పరిస్థితులలో గ్రామంలో యువతను సమీకరించి వారిలో వామపక్ష భావజాలను పెంపొందించారు. ఆయన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడం వల్ల ఉద్యోగరీత్యా కావలి పట్టణంలో పనిచేస్తూ అక్కడే స్థిర నివాసం ఉంటూ కావలి పట్టణంలో కూడా అనేక అభ్యుదయ సంఘాల్లో పనిచేశారు. సమ సమాజం నిర్మాణం కోసం, తాను నమ్మిన సిద్ధాంతం, ఆశయం కోసం చివరి వరకు కార్మిక, కర్షక వర్గ దృక్పథాన్ని మార్చుకోకుండా జీవించిన వ్యక్తి కరంపాటి నరసయ్య అని అన్నారు. ఆయన మృతి అభ్యుదయ, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా, మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, వేము పెంచలయ్య, కావలి పట్టణ సిపిఎం నాయకులు మాల్యాద్రి, పసుపులేటి పెంచలయ్య, ఇతర ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రూప్ -1 ఆఫీసర్‌గా 'తాన్యా పిన్నమనేని'

ప్రజాశక్తి-కావలి : కావలి ప్రాంత ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు, దామ చెంచయ్య మనుమరాలు, పిన్నమనేని శ్రీనివాస్, జ్యోతి దామాల పెద్దకుమార్తె తాన్యా పిన్నమనేని తెలంగాణ రాష్ట్ర గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యారు. ఈరోజే మున్సిపల్ కమిషనర్‌గా అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకున్నారు.

ఎన్నికైన నూతన కమిటీ

8గంటల పని విధానాన్నే అమలు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎంతో మంది కార్మికులు పోరాడి సాధించుకున్న 8గంటల పనివిధానాన్నే కొనసాగించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బోగోలు సిఐటియు కార్యాలయంలో ఎస్‌కె అన్వర్ ఆధ్వర్యంలో ఆదివారం సిఐటియు నూతన కమిటీ ఎన్నికైంది. కార్యక్రమానికి భవన కార్మికులు, అంగన్‌వాడీ, హమాలీ వర్కర్లు, ఆశావర్కర్లు, హాజరయ్యారు. నూతన కమిటీగా మండల కన్వీనర్ ఎస్‌కె బాదుల్లా, కోకన్వీనర్‌గా కాకు మల్లికార్జున, కోశాధికారిగా ఏ.పెంచలమ్మతో సహా 13 మంది కమిటీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు నాయకులు రెహనాబేగం పాల్గొని మాట్లాడుతూ దేశంలో త్యాగాలతో సాధించుకున్న కార్మికుల అనుకూలమైన చట్టాలన్నీ మార్పులు చేస్తూ 10 గంటలు పని విధానం తేవడం మహిళలు రాత్రి డ్యూటీలు కూడా చేయాలని చట్ట సవరణ చేయడం దుర్మార్గమైన చర్య అని, దానిని కార్మికులు తీవ్రంగా ఖండిస్తున్నారని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కోసం డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులు యువతతో భర్తీ చేయాలని బోగోలు మండలంలోని బిట్రగుంట గ్రామంలో 950 ఎకరాలు రైల్వే భూమి నిరుపయోగంగా ఉందని, నూతన కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తే యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశం కల్పించాలని, సిఐటియు యూనియన్‌గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో కార్మిక వర్గం మండలంలో ఐక్య పోరాటాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, సిఐటియు కార్యదర్శి, సిపిఎం నాయకులు రామయ్య, పొట్లూరి శ్రీనివాసులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-జలదంకి



మండలంలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చేతులమీదగా ప్రారంభం కానుందనిసొసైటీ చైర్మన్ కారియావుల అప్పలనాయుడు తెలియజేశారు. జలదంకి, బ్రాహ్మణక్రాక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎడగారు కింద సాగైనా వరి పంటకు మద్దతు ధర లేకపోవడంతో ఇటీవల జరిగిన మండల సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కరియావుల అప్పలనాయుడు మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. జిల్లా కలెక్టర్కు తీర్మానాన్ని తెలియజేశారు. ఈ క్రమంలో జలదంకి మండలంలో రెండు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఎంఎల్ఎ చేతుల మీదుగా సోమవారం ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు అందరూ హాజరుకావాలని, ఉదయం 9:30 నిమిషాలకు బ్రాహ్మణక్రాక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంఎల్ఎ ప్రారంభిస్తారని తెలిపారు.

బాధితులకు సిపిఐ నేతల పరామర్శ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

సంతపేట బట్టల మార్కెట్ కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిందని, బాధితులను సిపిఐ నేతలు జమలయ్య, సయ్యద్ సిరాజ్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రూ.2లక్షలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి బట్టల షాపులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. బాధితులకు జీవనాధారమైన బట్టల షాపులు కాలి బూడిద అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 30 అంగళ్లు నిర్వహిస్తూ, వీళ్లంతా పూర్తిగా నష్టపోయారని తెలిపారు. నష్టపోయిన బాధితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల గుర్రం జాషువా జయంతి వేడుకలు

నెల్లూరులో..

కావలిలో..

ప్రజాశక్తి-నెల్లూరు : కళా ప్రపూర్ణ, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా కెవిపిఎస్, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నెల్లూరులోని కెవిపిఎస్ ఆఫీసులోగుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జి.శేషయ్య మాట్లాడుతూ కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా చేసుకుని, గబ్బిలం, పిరదౌసి, లాంటి రచనల ద్వారా సమాజంలోని అంతరాణి తనాన్ని, అసమాన తలను చీల్చి చెండాడని అన్నారు. ఎక్కడైతే అవమానింపబడ్డాడో వారి చేతనే గండ పెండేరాన్ని తొడిగించుకొని ఏనుగు అంబారిపై ఊరేగిన మహాయుడని కొనియాడారు. అలాంటి మహనీయుని ఆదర్శంగా తీసుకొని ఈనాటి కులవ్యవక్షకు అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్, ప్రజానాట్యమండలి నాయకులు నూతలపాటి మోహన్, పి విజయకుమార్, డాల్. శ్రీధర్, కన్నయ్య, కే జాన్, వీరేంద్ర, సుధాకర్, ఎం సింహగిరి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ దళిత వర్గ జ్వాలాస్ఫూర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆదివారం విశ్వశాంతి పాఠశాలలో తెలుగు ధ్యానపీఠం ఆధ్వర్యంలో జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు ధ్యానపీఠం అధ్యక్షులు డాక్టర్ జిల్లా శ్రీనివాసులు, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి, కరస్పాండెంట్ రమణయ్య రోటరీ క్లబ్ సభ్యులు మల్లికార్జున్ రావు, సామాజిక కార్యకర్త మురళి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలేసి ఆయనని స్మరించుకున్నారు. అతిథి మాలకొండారెడ్డి మాట్లాడుతూ పాముకి పాలు, చీమకి చక్కెర పెట్టే ధర్మ భూమిలో దళితుడన్న మాట వింటే భారతమాత కూడా ఉలిక్కిపడుతుందని తన జీవిత ఘోషను ప్రపంచానికి తన గబ్బిలం కవిత్వం ద్వారా సందేశాన్ని ఈశ్వరుడికి పంపాడు. పిరదౌసి ద్వారా కవి ఎద విలాపాన్ని వ్యక్తపరిచాడు. మతాల మత్తు కులాల కుళ్ళు మధ్యనలిగిన బావ ఆవేశమే జాషువా కవిత్వ జ్వాల ప్రవాహం అని కొనియాడారు. కార్యక్రమంలో సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు గ్రంథాలయంలో ప్రముఖ కవి గుర్రం జాషువా, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లైబ్రేరియన్ జె.సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జాషువా రచనల ప్రాసంగికత, సామాజిక చైతన్యంపై వై.మునీంద్ర ప్రసంగించగా, భగత్‌సింగ్ పోరాటం, ఆయన త్యాగస్ఫూర్తి గురించి సత్యనారాయణ ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా జె.సురేంద్ర రెడ్డి ప్రముఖుల సేవలను స్మరించుకొని, వారి ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని విశ్రాంతి ఉపాధ్యాయులు వెలిశెట్టి నారాయణ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని షిరిడి సాయిరాం కాలేజీలో ఆత్మకూరు మండల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుర్రం జాషువా 130వ జయంతిని నిర్వహించారు. ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు వెలిశెట్టి నారాయణ రావు ప్రధాన వక్తగా మాట్లాడుతూ తెలుగు సాహిత్య ప్రపంచంలో ఒక పురాణ వ్యక్తి తన అపారమైన జ్ఞానంతో, కుల ఆధారిత వివక్ష కారణంగా ఎదుర్కొన్న పోరాటం ద్వారా జాషువా తన కవిత్వాన్ని సార్వత్రిక దృక్పథంతో రాశారన్నారు. ఆయన కళాతీత కవిత్వం, సాహిత్య రచనలకు సహస్రబ్ది కవి అని పిలవబడ్డారన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు హరికృష్ణ, కేసీ కృష్ణయ్య, ఒంటేరు మల్లికార్జున, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములు, ఎల్ఆర్‌పల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కావేటి సురేష్, విశ్రాంత ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, మోడీ శ్రీరాములు, లక్కు కృష్ణ ప్రసాద్, షిరిడి సాయిరామ్ కాలేజీ కరెస్పాండెంట్ రాజు హాజరయ్యారు.

పొదలకూరులో గాంధీజీ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : పొదలకూరులో జాతిపిత గాంధీజీ విగ్రహాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ఆవరణంలో గాంధీ విగ్రహావిష్కరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనను ఈ కార్యక్రమంలో భాగస్వామిని చేసిన ఆర్యవైశ్య సోదరులకు ధన్యవాదములు తెలిపారు. నెల రోజుల వ్యవధిలోనే మంచి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. గాంధీ మార్గంలో అందరూ నడవాలని కోరుకుంటున్నానన్నారు. అన్ని అనుమతులతోనే గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, వైసిపి పాలనలో మాదిరిగా పొదలకూరులో అర్ధరాత్రుల్లో అక్రమంగా విగ్రహాలు ఏర్పాటు చేయలేదన్నారు.

గాంధీజీ విగ్రహావిష్కరణ చేస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

మాట్లాడుతున్న మాలేపాటి నాగేశ్వరరావు

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం చెంచులక్ష్మిపురం గ్రామంలో ఆదివారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగులవరం వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగులవరం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ ఎర్రం వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందు ఉంటదని, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సహకారంతో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, మాకా, ఎస్.ఎస్. యాదవ్, టిడిపి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మంచి మాట కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహించే మంచిమాట కార్యక్రమం లో భాగంగా ఆదివారం "జీవిత సరిగమలు" అనే అంశం గురించి ఈనాటి ప్రధానవక్త సోమవరపు యానాదిరెడ్డి మాట్లాడారు. అనంతరం గుర్రం జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుభారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెద వేంకటరెడ్డి, గౌరవాధ్యక్షులు అంకినపల్లి గోవిందరెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎస్ వి రమణయ్య, కె వి శేషారెడ్డి, వెలిశెట్టి నారాయణ రావు, ఆర్థిక కార్యదర్శి ఒమ్మిన సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు రామయ్య స్వామి, టి.సి.వి. సుబ్బయ్య, ఓంకారం శ్రీనివాసరాజు ప్రచార కార్యదర్శి కలిశెట్టి రవీంద్రకుమార్, సుబ్బారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాధారణ నోటీసు
మహారాజశ్రీ ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No. 39 / 2025
నారు పెద వెంకటయ్య - పిటిషనరు
వర్సెస్
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,
గతములో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్
మర్రిపాడు బ్రాంచి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. రెప్రెజెంటెడ్ బై బ్రాంచి మేనేజర్
- రెస్పాండెంట్
సాధారణ నోటీసు
ఎవ్వరికి సంబంధించినచో వారికి:
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషను నందు పిటిషనరు తన పేరిటికి సక్సెషన్ సర్టిఫికేట్‌ను చనిపోయిన నారు యానాదయ్య @ యానాదిరెడ్డి, తండ్రి నాగిరెడ్డి గారి పేరున రెస్పాండెంట్ బ్యాంక్ నందు ఉన్న సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ నెం.19163017033 రు నందు గల డబ్బు తీసుకొనేందులకు గాను మంజూరు చేయవలసిందిగా గౌరవనీయ కోర్టు వారిని కోరియున్నందున, ఇందు విషయమై ఎవ్వరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నచో వారు స్వయముగా గానీ, లాయర్ గారి ద్వారా గానీ **తే10-11-2025** దిన పై కోర్టు వారియెదుట హాజరై తెలుపుకొనగలరు. లేనిచో కోర్టు వారు ఈ విషయమై వారి ఎదుట గల ఆధారములతో తగు నిర్ణయము తీసుకొనెదరు.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఆత్మకూరు
షేక్.సిరాజుద్దీన్
అడ్వకేట్, ఆత్మకూరు. సెల్: 94404 07627